రాణా దాటి.. జనంలోకి


లక్ష్మణచాంద: కనకాపూర్ వద్ద వాహనం ఆపి వివరాలు తెలుసుకుంటున్న మహిళా కానిస్టేబుళ్లు


భైంసాలో బాధ్యతలు అప్పగిస్తున్న సీఐ గోపినాథ్


సోన్‌లో మాట్లాడుతున్న సిబ్బంది


మామడలో..


బాసర రైల్వేస్టేషన్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు

మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్పీ జానకీషర్మిల మహిళా పోలీసులకు పెట్రోలింగ్(గస్తీ), ఎమర్జెన్సీ(బ్లూకోర్టు) బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. అందులో భాగంగా గురువారం జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా కానిస్టేబుళ్లకు పెట్రోకార్ బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు స్టేషన్ వదిలి బయట వాహనాల తనిఖీ నిర్వహించి ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఇకనుంచి వీరు వారంలో ఒకరోజు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తారు. భైంసా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అన్విత, శ్రీనిషకు సీఐ జి. గోపినాథ్ పెట్రోకార్ బాధ్యతలు అప్పగించారు. బాసర పోలీస్‌స్టేషన్ నుంచి సుబేదా, దీపిక, లక్ష్మణచాంద పోలీస్‌స్టేషన్ నుంచి శ్రీలత, పల్లవి, కడెం పోలీస్‌స్టేషన్ నుంచి లావణ్య, ఝాన్సీరాణి పెట్రోలింగ్, బ్లూకోర్టు విధులు నిర్వర్తించారు. ఖానాపూర్ పోలీస్‌స్టేషన్ నుంచి నర్సమ్మ, శ్రావణి, నర్మదా అనే కానిస్టేబుళ్లకు విధులు అప్పగించినట్లు సీఐ సైదారావు తెలిపారు. తానూరు పోలీస్‌స్టేషన్ నుంచి విజేత, అషు, మామడ పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్ నుంచి షహన భాను, వినీత.. సోన్ పోలీస్‌స్టేషన్ నుంచి అట్ల కీర్తనరెడ్డి, దాసరి సంధ్య పెట్రోకార్ వాహనంలో గస్తీ నిర్వహించినట్లు సోన్ సీఐ నవీన్‌కుమార్ తెలిపారు. కుంటాల నుంచి సవిత, అశ్విని.. ముధోల్ పోలీస్‌స్టేషన్ నుంచి రాజమణి, తేజస్విని పెట్రోకార్, బ్లూకోర్టు విధులు నిర్వర్తించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖానాపూర్‌లో విధుల్లో మహిళా కానిస్టేబుళ్లు..


కుంటాల : విధులకు వెళ్తున్న కానిస్టేబుళ్లు


తానూరు: హిప్నెల్లి ఎక్స్‌రోడ్డు వద్ద..


కడెం : విధులకు వెళ్తున్న పోలీస్ సిబ్బంది

క్లుప్తంగా

నేడు ఖానాపూర్‌లో ఇసుక వేలం

ఖానాపూర్: పట్టణంతోపాటు ఖానాపూర్ మండల పరిధిలో సీజ్ చేసిన 27 ట్రిప్పుల ఇసుకకు ఈనెల 7న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సుజాత ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొనేవారు గంట ముందు రూ. 5వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. ట్రాక్టర్ ఇసుక లోడ్‌కు రూ.1800 ప్రభుత్వ ధర కాగా.. దానికంటే ఎక్కువ ధరను వేలంలో చెల్లించే వారికి ఇసుకను అప్పగిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పట్టుకున్న ట్రాక్టర్ల వద్ద పోలీసులు

ముధోల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం పట్టుకున్నట్లు ముధోల్ సీఐ మల్లేశ్, ఎస్సై సందీప్ తెలిపారు. మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోకేశ్వరం నుంచి ముధోల్‌కు అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను వితోలి గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఎత్తిపోతల కమిటీ ఎన్నిక


చైర్మన్ అనిల్

లోకేశ్వరం: మండలంలోని రాజూర ఎత్తిపోతల కమిటీని గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎత్తిపోతల కమిటీ చెర్మన్‌గా అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, క్యాషియర్‌గా పర్షగౌడ్ ఎన్నికయ్యారు. చైర్మన్ మాట్లాడుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి మృతి


రాజు(ఫైల్)

ఖానాపూర్: ఖానాపూర్ మండలం దాసునా యక్‌తండా కార్యదర్శిగా పనిచేసే దేవొళ్ల రాజు(36) అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన స్వస్థలం మామడ మండలం కొరిటికల్ గ్రామం. కార్యదర్శి మృతి పట్ల పంచాయతీరాజ్‌శాఖ అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన


షెడ్డును పరిశీలిస్తున్న అధికారి

కుభీర్:మండలంలోని పల్సి గ్రామంలో గురువారం ఎంపీవో మోహన్‌సింగ్ పర్యటించారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య పనులతోపాటు సెగ్రిగేషన్ షెడ్డు, మురుగు కాల్వలు, నర్సరీని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి పాండుసింగ్ తదితరులు ఉన్నారు.

'అక్రమ నిర్మాణం అడ్డుకోవాలి'


ఫిర్యాదును అంటిస్తున్న నాయకులు

కుభీర్: మండలకేంద్రంలో యూనియన్ బ్యాంకు ఎదుట ఓ ఇంటి యజమాని మురుగు కాలువపై అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని ఆరోపిస్తూ కొందరు స్థానికులు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదు ప్రతిని అంటించారు. ఇన్‌చార్జి ఈవో, ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదును అంటించారు. అనంతరం స్థానికులు సదరు అధికారులతో ఫోనులో సమస్యను విన్నవించారు. అక్రమ నిర్మాణంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని కాలనీవాసులు పేర్కొన్నగా సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

సద్వినియోగం చేసుకోండి

నర్సాపూర్ (జి): ఎల్‌ఆర్‌ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ తిరుపతిరెడ్డి ఓ ప్రకటనలో కోరారు. భూముల క్రమబద్ధీకరణ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31 వరకు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లించాలని తెలిపారు.

బాధిత కుటుంబాలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి సాయం

ఖానాపూర్: పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన అమంద కిరణ్, శ్రీరాంనగర్ కాలనీకి చెందిన రేపాక వేణు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ పరామర్శించారు. వారికి రూ.2500 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్, నాయి సంతోష్, గోడాపురం సందీప్, మదిరె శ్రీనివాస్, దుర్గి అజయ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బాలాజీవాడలో గురువారం శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. స్వామివార్లకు అభిషేకాలు, హారతి, తదితర పూజాది కార్యక్రమాలు జరిపించారు. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

బాబా ఆలయంలో పూజలు


భజన చేస్తున్న భక్తులు

కుంటాల:మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం ఆలయంలో గోపూజ, బాబాకు మంగళస్నానం, అభిషేకం, అర్చన, హారతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ఊరూరా బీజేపీ కార్యకర్తల సంబరాలు


లోకేశ్వరంలో స్వీట్లు తినిపించుకుంటున్న నేతలు


సోన్‌లో..


లక్ష్మణచాందలో..


భైంసాలో మిఠాయి తినిపించుకుంటున్న నేతలు


ఖానాపూర్‌లో సంబురాల్లో పాల్గొన్న నాయకులు

లోకేశ్వరం: ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడంపై ఆ పార్టీ నాయకులు గురువారం మండలకేంద్రంలోని భగత్‌సింగ్ చౌరస్తాలో సంబురాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ సాయన్న, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, నల్ల రమేశ్, భూమేశ్, శ్రీధర్, భోజన్న, లక్ష్మణ్‌రావు, సాయినాథ్ , రాజశేఖర్, సుదర్శన్, మేకల రమేశ్, సరస్వతి ఉన్నారు.

తానూరు: ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు తానూరు బస్టాండ్ ప్రాంతంలో సంబరాలు చేసుకున్నారు. మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి, చిన్నారెడ్డి, శివాజీ పటేల్, కృష్ణ, దేవిదాస్, ప్రశాంత్, గణేశ్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో బీజేపీ మండలాధ్యక్షుడు దత్తాత్రి, నాయకులు చంద్రకాంత్, బి.శంకర్, వెంకటస్వామి, సంతోష్, గణపతి, లింబాద్రి తదితరులు ఉన్నారు.

సోన్: మండలకేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు మార గంగారెడ్డి, జక్క రాజేశ్వర్, హరీశ్‌రెడ్డి, సాగర్, నరేశ్, అశోక్, సంతోష్, గంగారెడ్డి, గోవర్దన్ రెడ్డి, సాయినాథ్, గణేశ్, మనోహర్, నారాయణ, పొశెట్టి, రమణ, రాజు, రంజిత్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో నిర్వహించిన బీజేపీ సంబురాల్లో మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలకేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు కాల్వ నరేశ్, నాయకులు తిరుమలచారి, రాంశంకర్‌రెడ్డి, పోతన్న, మహేందర్, గోవర్ధన్, నరేశ్, తదితరులు ఉన్నారు.

మామడ: మండల కేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో ఆ పార్టీ మండల కన్వీనర్ రంజిత్‌కుమార్, నాయకులు ఏలేటి లింగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని బస్టాండు వద్ద నిర్వహించిన సంబురాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, అడ్వాల రమేశ్, పోశెట్టి, రంజిత్, నర్సారెడ్డి, రాజేశ్వర్, గంగాధర్, రాజు, రవి, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఎస్‌ఎస్ కాటన్‌లో బీజేపీ మండలాధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఏరియాస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంచుకున్నారు. మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, పోశెట్టి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, దిలీప్ తదితరులున్నారు.

కుంటాల: కుంటాలలో బీజేపీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్‌కుమార్, సాయి సూర్యవంశీ, సాదు ప్రభాకర్, సిందె దత్తు పటేల్, జక్కుల గజేందర్, తాటి శివ, కల్యాణ్ గజేందర్, కొండన్నగారి రమణారావు, గజ్జారాం, రవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో మోదీ చిత్రపటం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ ఆధ్వర్యంలో నాయకులు సంబురాలు చేసుకున్నారు. అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్, పుప్పాల ఉపేందర్, సత్యవతి, బుచ్చన్న, మల్లయ్య, అనిల్‌రావు, రవీందర్, గిరి, ఉన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


ఖానాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


బాదనకుర్తిలో పాల్గొన్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, మహా సంకల్పం, విశేష గణ పతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, పంచగవ్య మేళనం, అంకురారోపణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, రుద్రహోమాలు, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం తోపాటు మంగళగౌరీ సమేత నగరేశ్వరస్వామి, రమా సహిత శ్రీ సత్యనారాయణస్వామి కల్యాణం నిర్వహించారు. శుక్రవారం సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు.

ఖానాపూర్: మండలంలోని బాదనకుర్తి గ్రామంలో ఉన్న శ్రీరాజరాజేశ్వర ఆలయ 15వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పండితులు బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి వైదిక బృందం ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, బిల్వపత్ర అర్చన, గణపతి పూజ, శివపార్వతుల కల్యాణం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేపట్టారు. బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్‌నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ తదితరులు పూజలు చేశారు.

వృద్ధాశ్రమంలో దంత పరీక్షలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని సాగర్ కాలనీలో ఉన్న డవ్ వృద్ధాశ్రమంలో నిర్మల్ డెంట ల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. దంత వైద్యులు వెంకటరమణ, సతీశ్, రాజేశ్, రాంరెడ్డి, నితిన్, వంశీ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మదిరె సత్యనారాయణ తండ్రి నీటి సంఘం మాజీ చైర్మన్ చిన్నపెద్దులు, పట్టణంలోనే పోలవేణి లక్ష్మినర్సయ్య తల్లి పోశవ్వ ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని గురువారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ పరామర్శించారు. అనంతరం ఎర్వచింతల్ వెళ్లి అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ నేత తిరుపతి కుమారుడిని పరామర్శించారు. పలువురు నేతలు ఉన్నారు.





ఎప్పుడూ నీటితో కళకళలాడే స్వర్ణ ప్రాజెక్టులో ఎండల తీవ్రతకు నీటిమట్టం తగ్గుతోంది. ప్రాజెక్టు కిందకు చుక్క నీటిని వదలకపోవడంతో నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామంలో స్వర్ణవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం నీరు లేక వెలవెలబోతోంది. ఎండలు మరింత ముదిరితే వాగులు, వంకలు, చెరువులు ఎండిపోయే అవకాశం లేకపోలేదు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం


ఖానాపూర్‌లోని ఏఆర్‌ఎస్ పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై రాహుల్, సిబ్బంది

ఖానాపూర్: జిల్లాలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 272 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా నలుగురు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్ తెలిపారు. ఏఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో 272 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా ఏడుగురు గైర్హాజరైననట్లు ప్రిన్సిపాల్ భూక్య రమేశ్‌నాయక్ తెలిపారు. అంతకుముందు పరీక్ష కేంద్రాలను ఎస్సై రాహుల్ గైక్వాడ్ తనిఖీ చేశారు.

18 మంది గైర్హాజరు

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 431 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 413 మంది పరీక్షలు రాశారు. 18మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కాసు నవీన్‌కుమార్, డీవోబీ సంతోష్ తెలిపారు.

విద్యార్థులు పొదుపు అలవర్చుకోవాలి


బహుమతులు అందిస్తున్న మేనేజర్ రామ్‌గోపాల్

దస్తురాబాద్: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ పొదుపు అలవర్చుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ సూచించారు. బాలశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం దస్తురాబాద్ కేజీబీవీలో విద్యార్థినులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ తిరుమల, సిబ్బంది, సీఎఫ్‌ఎల్ సిబ్బంది, వలంటీర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ


వితాపూర్‌లో భూమిపూజ చేస్తున్న అధికారులు

కుంటాల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని వితాపూర్‌ను ఎంపిక చేయగా గురువారం గ్రామంలో 35 ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా గృహ నిర్మాణాధికారి రాజేశ్వర్ అన్నారు. మిగతా గ్రామాల్లో దశలవారీగా ఇళ్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈఈ దయానంద్, ఎంపీడీవో లింబాద్రి, ఏఈ సవేరాం, మాజీ సర్పంచ్ గల్లపురం లక్ష్మీరమేశ్, పంచాయతీ కార్యదర్శి ఉత్తమ్, ఎఫ్ఏ సుదర్శన్, కారోబార్ లక్ష్మణ్, సుదర్శన్‌రెడ్డి, లింగారాం పటేల్, మాధవరావు, విఠల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సంగంపేట్‌లో..

సోన్: పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని సంగంపేట్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో సురేశ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ దశల వారీగా నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖలీల్ అహ్మద్, హౌసింగ్ డీఈ గంగాధర్, ఏఈ నదీమ్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంకరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో సునీత

ఖానాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో సునీత అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఎండలు పెరుగుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు. నర్సరీల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జాబ్‌కార్డు కలిగిన ఉపాధి కూలీలు పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

కార్యవర్గం

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని శివాజీచౌక్ సమీపంలో ఉన్న ఈశ్వర సాయి టవర్స్ అపార్ట్‌మెంటు కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పూంద్రు చరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిచరణ్ రెడ్డి, కోశాధికారిగా రాజశేఖర్ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు.